క్లుప్తంగా

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన చైర్మన్

వినుకొండ(నూజెండ్ల): స్థానిక వినుకొండ శాఖ గ్రంథాలయాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి ఎఫ్ఏసీ కందుల ఝాన్సీలక్ష్మిలు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయ నూతన భవనం కోసం స్థల సేకరణ, గ్రంథాలయ సీఈఎస్ఎస్ గురించి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసీల్దార్ కిరణ్‌కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో వినుకొండ శాఖ గ్రంథాలయ అధికారి భూక్యా బద్రినాయక్ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల అదాలత్

చిలకలూరిపేటటౌన్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16వ తేదీ విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఈఈఈ చల్లా రమేష్ తెలిపారు. గుంటూరు డివిజన్ పరిధిలోని మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10.30, మధ్యాహ్నం 1.30 వరకు అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమానికి హాజరై సమస్యను రాత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముగిసిన అహోరాత్రి మహా మృత్యుంజయ యాగం



వినుకొండ(నూజెండ్ల) : లోక కళ్యాణార్థం, వైరస్‌లను పారదోలేందుకు శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లిలో గల సాయి బృందావనం ఆవరణలో హిమాలయ గురూజీ చేపట్టిన 72 గంటల అహోరాత్రి మహా మృత్యుంజయ యాగం దిగ్విజయంగా పూర్తయింది. చివరి రోజు మంగళవారం పూర్ణాహుతి కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డి, డాల్ మిల్లర్ రామడుగు కోటేశ్వరరావు, తాతా రమేష్, కొప్పురావూరి సుధాకర్, పరుచూరి సత్యనారాయణ, పెనుగొండ ఆంజనేయులు ప్రవీణ్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూడికతీతకు సహకరించండి

15 వార్డులోని కొండలరావుపేటలో సైడు డ్రెయిన్లలోని పూడిక తొలగింపు ప్రత్యేకడ్రైవ్ కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రతి వార్డులో మురికినీరు కాలువల్లో నీరు పారే విధంగా పూర్తిస్థాయిలో పూడిక తొలగింపును ప్రతి ఒక్క వార్డు శానిటేషన్ సెక్రటరీ దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. పట్టణ ప్రజలు ఇళ్లముందు మురుగు కాలువలపై ఏర్పాటుచేసిన బండలను తొలగించి పూడిక తీసేందుకు పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు. –నరసరావుపేట



వెబ్‌సైట్‌లో నమోదు చేయండి



పరీక్షల అనంతరం తరగతి వారీగా విద్యార్థులకు వచ్చిన మార్కులను విద్యాశాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఎంఈవో కె.లక్ష్మి ఆదేశించారు. పట్టణంలోని కేవీఆర్‌నగర్‌లో ఉన్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రికార్డులు పరిశీలించారు. ఎఫ్ఏ4 పరీక్షల తీరును పరిశీలించారు. తరగతి వారీగా రిజిస్టర్లు, రైస్ రిజిస్టర్, చిక్కీ రిజిస్టర్, ఎగ్ రిజిస్టర్, మధ్యాహ్నభోజన టేస్ట్ రిజిస్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కె సుధా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. –చిలకలూరిపేట

పారదర్శకంగా ఉండాలి

బేకరీ యజమానులు బిస్కట్స్ బెడ్స్ తదితరవన్నీ పారదర్శకంగా తయారు చేయాలని జిల్లా ఆహార భద్రత అధికారి సి.హెచ్. లక్ష్మినారాయణ సూచించారు. మండల కేంద్రంలోరి బేకరీ దుకాణాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాపార సంస్థలు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలన్నారు. గడువు ముగిసిన వాటిని అమ్మరాదన్నారు. అనంతరం శాంపిల్ సేకరించారు. ఇటీవల శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో జరిగిన ఫుడ్ పాయిజెన్ సంబంధించిన ల్యాబ్ రిపోర్టును పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాలాది శ్రీనివాసరావుకు అందజేశామన్నారు. – శావల్యాపురం



పంట ఏదైనా ఈక్రాప్ తప్పనిసరి

జిల్లా వ్యవసాయాధికారి మురళి

నాదెండ్ల: రైతులు ఏ పంటను పండించినా ఈక్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకుని ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందాలని పల్నాడుజిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి చెప్పారు. పల్నాడు జిల్లా సాతులూరు గ్రామంలోని వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈక్రాప్ నమోదు సామాజిక తనిఖీ కోసం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం రబీ కాలంలో సాగు చేసిన పంటలను ఈక్రాప్ నమోదు అయ్యాయని, సామాజిక తనిఖీ కోసం నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు. ఈక్రాప్ చేయించినట్లయితే ప్రభుత్వం అందించే మద్దతు ధరలతోపాటూ జాతీయ విపత్తుల్లో పంట నష్టపోయిన వారికి ఇన్‌పుట్ సబ్సిడీతో పాటూ రైతులకు అందాల్సిన పరికరాలు అందుతాయన్నారు. ఈ రబీలో గతేడాది కన్నా మొక్కజొన్న సాగు పెరిగిందని, శనగ పంట కూడా ఈ ఏడాది దిగుబడి ఆశాజనకంగా ఉన్నట్లు తెలిపారు. త్వరలో రైతు భరోసా కేంద్రాల ద్వారా శనగ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం ఏడీఏ రవి కుమార్, నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ, మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్, శనగల కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి రవీంద్రబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు రామారావు, వేణుగోపాల్, పాల్గొన్నారు.



సాతులూరు ఆర్‌బీకేలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి మురళి

ప్రభుత్వ సహకారం అభినందనీయం

గుంటూరు ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్

శావల్యాపురం: గ్రంథాలయాల్లో పాఠకులతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు నిమిత్తం ప్రభుత్వం రూ.25 లక్షల నిధులను కేటాయించినట్లు ఉమ్మడి గుంటూరు జిల్లాల చైర్మన్ బత్తుల దేవానంద్ వెల్లడించారు. మంగళవారం స్థానిక గ్రంథాలయ శాఖను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో గ్రంథాలయాల అభ్యున్నతితో పాటు డిజటల్ గ్రంథాలయాలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల పరిధిలో 98 శాఖలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఆదనంగా 44, పుస్తక నిర్వహణ కేంద్రాలు 140 ఉన్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లా నెల రోజుల వ్యవధిలో పాఠకులకు అవసరమైన పుస్తకాల కోసం నెలరోజుల వ్యవధిలో రూ.4 లక్షలు నిధులు వెచ్చించినట్లు చెప్పారు. ప్రభుత్వ పరంగా దాతలు సహకారంతో స్థలాలు వితరణ చేస్తే సత్వరమే ప్రభుత్వ పరంగా శావల్యాపురంలో గ్రంథాలయ భవనం ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా కలెక్టరు సారథ్యంలో వినుకొండ, పిడుగురాళ్ల పట్టణాల్లో త్వరలో స్థలాలు గుర్తిస్తామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల పరిధిలో గ్రంథాలయాలకు సంబంధించి సేస్ బకాయి రూ.11 కోట్లు ఉన్నట్లు చెప్పారు. ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.జాన్సీలక్ష్మీ, అధికారి గంగవరపు అర్జున్‌రావు, చెవల శ్రీరాములు ఉన్నారు.



శావల్యాపురం గ్రంథాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేస్తున్న చైర్మన్ బత్తుల దేవానంద్

వినియోగదారుల సంఘ సమావేశం నిర్వహించాలి

నరసరావుపేట: ప్రతి మండల కేంద్రంలో తహసీల్దార్ అధ్యక్షతన ప్రతి రెండు నెలలకో సారి వినియోగదారులు, అధికారులతో సమావేశం నిర్వహించాలని పట్టణ వినియోగదారుల సంక్షేమసంఘ ఉపాధ్యక్షులు కుంచాల స్వామి కోరారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం రైతులు వాడే విత్తనాల నుంచి తాగే నీరు, తినే తిండి వరకు సర్వం కల్తీమయంగా మారిందన్నారు. తూనికలు, కొలతల్లో కూడా భారీ వ్యత్యాసాలకు పాల్పడుతున్నారన్నారు. అక్రమాలను నివారించేందుకు వినియోగదారుల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, అధికారులతో సమావేశం నిర్వహించి చట్టాలు, నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సభ్యుడు కాంతారావు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పాన్ని పారదర్శకంగా అమలు చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి మల్లావరపు విజయ్‌భాస్కర్‌రెడ్డి

శావల్యాపురం: జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి మల్లావరపు విజయ్ భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటి పన్నులు వసూలు, జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం నిర్వహణ అమలు తీరుపై మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో శానిటేషన్ సిబ్బంది సేకరించిన తడి, పొడి చెత్తను రోడ్లపై వేయకుండా తప్పనిసరిగా ఘన వ్యర్థాల కేంద్రాలకు తరలించాలని, శానిటేషన్ సిబ్బంది వేతనాలు సకాలంలో అందేలా పంచాయతీ కార్యదర్శులపై బాధ్యత వహించాలన్నారు.

శావల్యాపురంలో జాతీ య రహదారి మార్గం వెంబడి చెత్తా చెదారం సత్వరమే తొలగించాలన్నారు. త్వరలో అన్నీ గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు పోస్టులు భర్తీకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇక నుంచి గ్రామ పంచాయతీల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో రక్షిత మంచినీటి పథకం ఫిల్టర్ బెడ్స్‌లో ఇసుక మరమ్మతులకు చేపడుతున్నట్లు చెప్పారు.

జిల్లాలో ఇంటి పన్నులు వసూలు 56.47 శాతం ఉందని ఈనెలాఖరులోగా 80 శాతం అయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టామన్నారు. శావల్యాపురం మండలంలో 52 శాతం ఇంటి పన్నులు వసూలు చేసినట్లు చెప్పారు. పల్నాడు జిల్లాలో ఇంటి పన్నులు వసూలు చేయడంలో చివరి దశలో అచ్చంపేట మండలం ఉందన్నారు. అనంతరం శావల్యాపురంలో ఘన వ్యర్థాల కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించి పురోగతిలో ఉండేలా చూడాలన్నారు. చెత్తా సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయ మార్గాలు పెంపుదల చేయాలన్నారు. ఆయనతో పాటు ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఈవోపీఆర్‌డి పి.సుగుణ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



మాట్లాడుతున్న విజయ్‌భాస్కర్‌రెడ్డి

హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలి

ఈపూరు: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఏపీఎస్ఏసీఎస్, చైల్డ్ ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో లింక్ వర్కర్స్ స్కీమ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అగ్గిగుండాల, కొచ్చర్ల, కొండ్రముట్ల గ్రామాల్లో లింక్ వర్కర్ స్కీమ్ పనిచేయుచున్న వారికి అడ్వొకేసీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.లక్ష్మీభవాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెచ్ఐవీ ఎలా వస్తుంది, ఎలా రాదు, హైరిస్క్ వారిని గుర్తించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం, వారికి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి తక్షణమే మందులు ఇప్పించడం ద్వారా వారి జీవితకాలాన్ని పెంచవచ్చన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో జరగడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. గుంటూరు జిల్లాలో లింక్ వర్కర్ స్కీమ్ 103 గ్రామాలకు పైగా పనిచేస్తుందని, హెచ్ఐవీ గురించి, నివారణ చర్యల గురించి సూపర్‌వైజర్ విశ్వేశ్వరరావు తెలిపారు. హెచ్ఐవీ సోకిన వారిపట్ల వివక్షత చూపరాదని సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్రంలో ఎయిడ్స్ వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ డాక్టర్లు రేణుకాదేవి, కమలాకర్‌రావు, ఐసీటీసీ కౌన్సిలర్ సీహెచ్. నాగరాజు, టీబీ యూనిట్ డి.కమల థెరిసా, ఎల్‌టీలు షేక్ శబ్బర్‌బాషా, శ్రీనివాసాచారి, సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బి.లక్ష్మీభవాని

సామూహిక నులిపురుగుల నిర్మూలన

ఈపూరు: జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా మండలంలోని కొచ్చర్ల, ఈపూరు ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మంగళవారం మింగించారు. ఈ సందర్భంగా కొచ్చర్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కోపెల దేవరాజ్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులు, విద్యార్థుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, వాటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ హనుమకుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్రబాబులు మాట్లాడుతూ కొచ్చర్ల పీహెచ్‌సీ పరిధిలో 2842 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మిగించడం జరిగిందని, మిగిలిన పిల్లలకు ఈ నెల 18వ తేదీన మాత్రలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో కె. సాంబశివరావు, ఎంపీహెచ్ఏ బి.శివకృష్ణ, ఏఎస్ఎం సీతాబాయి, హైస్కూల్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో....

రొంపిచర్ల: మండలంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మండలంలోని రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల జిల్లా పరిషత్, మండల పరిషత్, యూపీ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తహసీల్దార్ జి. అంకారావు, జెడ్పీ పాఠశాలలో హెచ్ఎం మొహిద్దిన్ సాహెబ్, ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వైద్యసిబ్బంది మాత్రలు పంపిణీ చేశారు. వి.రెడ్డిపాలెం ఆరోగ్య కేంద్ర పరిధిలో 4,190 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయాల్సి ఉండగా, 3,986 మందికి మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారులు డాక్టర్ స్వాతి, రేవతీబాయి, మురళీధర్, ఎంపీహెచ్ఈవో సురేష్‌కుమార్, పీహెచ్ఎన్ సుజాతకుమారి, హెల్త్‌సూపర్‌వైజర్ అబ్దుల్ రెహమాన్, షేక్ కరిముల్లా, నీలవేణి, హెచ్‌వి శాంతకుమారి, కిరణ్, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో....

బొల్లాపల్లి: పిల్లల్లో అనేక రకాల వ్యాధులకు నులిపురుగులే కారణమని ఎంపీపీ బత్తి రాములు అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రెగ్యులర్ ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు ఉపకరించే ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను మింగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నులిపురుగుల వలన మానసిక, శారీరక ఎదుగుదలకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. అనంతరం తహసీల్దార్ వి.సుధాకర్ శర్మ మాట్లాడుతూ పోషకాహార లోపంతో పాటు రక్తహీనత ఏర్పడి పిల్లలు నీరసంగా ఉండటానికి నులిపురుగులే కారణమని చెప్పారు. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 7990 విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 4109 మంది చిన్నారులకు నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు అందజేయడం జరిగిందని ఎంపీడీవో టి.పార్వతి ఈ మేరకు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు శంకర్‌నారాయణ, పాఠశాల హెచ్ఎం బి.పద్మావతి, సచివాలయ ఉద్యోగులు, సీఆర్‌పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: చిన్నారుల్లో నులిపురుగుల కారణంగా రక్తహీనత, అనారోగ్యం తలెత్తుతాయని, నులిపురుగుల నివారణకు వైద్యుల సూచనల ప్రకారం మాత్రలు వినియోగించాలని ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్ చెప్పారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్‌బెండాజోల్ మాత్రలుపంపిణీ చేశారు. మండల పరిధిలో 7380 మంది చిన్నారులకు గాను 95 శాతం మందికి ట్యాబ్లెట్లు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు, వైద్య సిబ్బంది భూపతిరావు, విజయరాజు, రత్నరాజ్యం పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మండలంలోని 15గ్రామపంచాయతీల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 95.67 శాతం నమోదు అయినట్లు ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో 6397 మంది లబ్ధిదారులు గుర్తించగా 6121 మందికి అల్‌బెండ్‌జోల్ మందు బిళ్లలు మింగిచామన్నారు. అనంతరం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల్లో అల్‌బెండజోల్ మందు బిళ్ళలు మింగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సయ్యద్ ఇబ్రహీం, వేముల వెంకట భాస్కర్,ప్రధానోపాధ్యాయులు జాలాది శ్రీనివాసరావు, విజయ్‌భాస్కరరావు, జంగాల అనిత, రంగారావు, సూపర్‌వైజర్లు అరవపల్లి సూర్యకుమార్, సాయిగీతా పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నూజెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ఎలిమెంటరీ స్కూల్స్, హైస్కూల్స్, కళాశాలల్లోని చిన్నారులకు, విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్‌ను వైద్యసిబ్బంది మింగించారు. ఈ సందర్భంగా మండలంలోని పాత ఉప్పలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమాన్ని జిల్లా అధికారిణి (డీఐఓ) గీతాంజలి పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ యొక్క ప్రాధాన్యత, రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై తెలియజేశారు. అదేవిధంగా నూజెండ్ల జడ్పీహెచ్ పాఠశాలలో నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, జడ్పీటీసీ జడ్డా సుబ్బులురామయ్య, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరమ్మ, ఎంపీడీవో ఎస్‌కే జిలానీ బాషా, పీహెచ్‌సీ డాక్టర్ పుష్పేంద్ర, హెల్త్ సూపర్‌వైజర్ పి.వరప్రసాద్, సీహెచ్‌ఓ సురేఖ, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యడ్లపాడులో...

యడ్లపాడు: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్‌బెండజోల్ మాత్రల్ని ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని లింగారావుపాలెం గ్రామంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ఎస్ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో వై హనుమారెడ్డి పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. 1–19 ఏళ్లలోపు పిల్లలు 9,682 మందికి తొలిరోజు ఆల్‌బెండజోల్ మాత్రల్ని మింగించగా లక్ష్యాన్ని 92శాతం చేరుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ కరీమూన్, ఎంపీటీసీ రాఘవయ్య, షేక్ సుభాని, సీహెచ్‌వో పున్నారావు పాల్గొన్నారు.



రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, వైద్యాధికారులు





లింగారావుపాలెంలో మాత్రల్ని విద్యార్థినికి మింగిస్తున్న ఎంపీడీవో వై హనుమారెడ్డి, వైద్య సిబ్బంది



శావల్యాపురంలో మందు బిళ్లలు మింగించే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



ఉప్పలపాడు లో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న జిల్లా అధికారిణి గీతాంజలి



ఈపూరులో ఆల్బెండజోల్ మాత్రలను మింగిస్తున్న సర్పంచ్ కోపెల దేవరాజ్



నాదెండ్లలో విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్

కుంగ్‌ఫూలో గణపవరం విద్యార్థుల సత్తా

నాదెండ్ల: ఆత్మరక్షణ విద్యల్లో విశిష్టమైన కుంగ్‌ఫూలో గణపవరం విద్యార్థులు సత్తా చాటడం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చెప్పారు. గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందుతున్న 21 మంది విద్యార్థులు 24 మెడల్స్ సాధించారు. వీరిలో 13 బంగారు, 11 రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ నెల 12న చిలకలూరిపేట మోడరన్ కాంప్లెక్స్‌లో జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ ఇంటర్‌స్టేట్ ఇంటర్నేషనల్ కరాటే అండ్ కుంగ్‌ఫూ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న షణ్ముఖి, అక్షయ్, చైతన్య రెడ్డి, వైష్ణవ్‌రెడ్డి, భవాని, భృగుణేశ్, సాయిశరణ్, ధర్మతేజ, ప్రశాంత్‌రాజ్‌లు బంగారు పతకాలు సాధించగా, బాలమణికంఠ, శ్రీవిద్య, కీర్తి, అక్స, కుశలసాయి, లోకేష్, హుస్సేన్, నసీమ రజత పతకాలు సాధించారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ కమాల్‌బాషా, ట్రైనర్ సుభాని మాట్లాడుతూ, ఈ పోటీల్లో చిన్నారులు కష్టపడి నేర్చుకుని పతకాలు సాధించారన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో గణపవరం సొసైటీ చైర్మన్ కాట్రు రమేష్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో గ్రాండ్ మాస్టర్ కమాల్‌బాషా

కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

నరసరావుపేట: నర్సరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, మాచర్ల ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా చేస్తున్న నీటి కాసుల పరీక్షలు, చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎ.భువనేశ్వరి ప్రజలను కోరారు. మంగళవారం ప్రపంచ నీటి కాసుల వ్యాధి అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎన్.సురేష్ మాట్లాడుతూ నీటికాసులు వలన వచ్చే నష్టాల్ని ప్రజలకి వివరించారు. కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీవీ రంగారావు, కంటి వైద్యులు డాక్టర్ పాల్ చంద్ర శేఖర్, డా హేమశ్రీ, సిబ్బంది మురళీ, రామకృష్ణ, గ్రేస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ భువనేశ్వరి

వ్యక్తి మృతి

చిలకలూరిపేటటౌన్: పట్టణంలోని టిడ్కో గృహాల్లో నివాసం ఉండే కంభంపాటి సుధీర్ బాబు (39) ద్విచక్ర వాహనంపై వస్తుండగా ట్రావెల్ ఆటో ఢీకొట్టింది. ప్రమా దంలో సుధీర్‌బాబు సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య రాజేశ్వరి, కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.